# కథ పేరేమిటి?

శివదాసుకృష్ణ స్నానంచేసి శివాలయానికి వెళ్ళాడు. అతను పూజచేసి, అభిషేకంచేసి, ప్రదక్షిణంచేసి; ఏకధ్యానంతో జపంచేస్తున్నాడు. అతనికి భక్తి ఎక్కువ అయింది.

అక్కడనే వున్న యిద్దరు ఇతని గురించి చెప్పుకుంటున్నారు. ఆయిద్దరు కూడ రోజూగతి తప్పకుండా, శివాలయానికి వస్తారు. పూజలుచేస్తారు. ఒకాయన పేరు మకరావధానులు, ఆయన ఆశ్చర్యపోతూ, కరకటావధానులుతో ఇలాఅన్నాడు.

అతని చూస్తే చిన్న కుర్రవానిలా వున్నాడు. అతనికి భక్తిమించిపోయింది ఈ చిన్నవయసులో ఇదివెందుకు? చదువకుని, ఉద్యోగంచేసి; పెళ్ళిచేసుకొని సంసారం యీది, అప్పుడు భక్తిలోకి రావాలి అతని గురించి చెప్పండి బావగారూ" అన్నాడు.

కరకటావధానులు ముక్కుపొడి పీల్చి, ఆయనతో

"భక్తికి చిన్నా, పెద్ద ఏమిటి? అందరూ అర్హులే; దానంతట అదే రావాలి దానిలాగే చదువుకూడ" అని ముక్కుపొడి తీసి పీల్చాడు.

"నిజమే ముందు గృహస్థాశ్రమం స్వీకరించిన తరువాతనే" అన్నాడు.

"ఎందరు లేరూ! ధ్రువుడు, ప్రహ్లాదుడు చిరంజీవి మార్కండేయులు లేరా! అలానే అంటూ ఇంకొకసారి పొక్కం పీల్చి; మకరావధానులుతో చెప్పటం మొదలుపెట్టాడు.

"శివదాసు తండ్రి ప్రభాకరరావు ఆయన తాతలనాటి నుంచీ వస్తున్న ఆస్తిని కాపాడుకుంటూ, ఉద్యోగం చేస్తున్నాడు, మరో ప్రక్క వ్యాపారం చేస్తున్నాడు. ఆయనకి ముగ్గురు కుమారులు. శివదాసు రెండవవాడు అసలు పేరు శివకుమార్. పెద్దవాడులాయర్ శివకుమార్ ఎం. యస్. సీ ప్యాస్ అయి, ఐ. ఏ. యస్. పరీక్ష ప్యాస్ అయ్యాడు. మూడవవాడు ఇంజనీయరు చదువుతున్నాడు. మూడవవాడు రెండవ భార్యకొడుకు, శివదాసు పుట్టినప్పుడు తల్లి చనిపోయింది. అతను తల్లి గండాన జన్మించాడు. తల్లి చనిపోగానే, ప్రభాకరరావు ఉద్యోగం పోయింది. దాంతోనే వ్యాపారంలో బాగా నష్టం వచ్చింది. దీనివల్ల ఆయన శివదాసు అంటే మండిపోతాడు ద్వేషం బాగా పేర్కొంది. అతను కనిపిస్తేచాలు పాపం చుట్టుకుంటుందనితప్పుకునేవాడు, శివదాసుని తనఎదుట వుండటం ఇష్టంలేక అతని ఇంట్లోంచి వెళ్ళగొట్టాడు. కట్టుబట్టలతో బయటికివచ్చిన శివదాసు, అతను చదువుకున్న స్కూలులో మాష్టర్ల సహాయంతో చదువుకున్నాడు. అలా చదువుతు స్కూల్ ఫైనల్ వరుకు చదివాడు. ఇన్నిసంవత్సరాలు గడిచిన తరువాత తండ్రిని చూడాలని వెళ్ళాడు. కాని ఆయన రానివ్వలేదు, పైపెచ్చు అతనితో ఇలాఅన్నాడు.

"ఛీ! నీ ముఖం నాకు చూపించకు నేను నీకు తండ్రిని కాను; నీవు నాకు కుమారుడివికావు. నీకు నాకుసంబంధం ఏనాడోపోయింది వెళ్ళు లోపలికి రాబోకు" అని గుమ్మంలో నుంచున్నాడు. శివదాసు చిన్నబుచ్చుకున్నాడు. ఎంతో ప్రేమగవచ్చాడు. అదికాస్త తండ్రితిరస్కరించాడు అక్కడను చీ, నడచుకుంటూ వెనక్కివెళ్ళాడు. అతను తనేనెపాపం చేసాను? నన్నెందుకిటి వేసాడు? నేను తల్లిని చూడలేదు మాతృప్రేమఅంటే ఏదో తెలియదు,- నాన్నని ఆయనమీద ఎంతో ఉబలాటం వుంది. నన్ను దగ్గరికి తీసుకుంటాడని ఇద్దరికొడుకులతో సమానంగా చూసుకుంటాడని, తండ్రిప్రేమకి ఎదురుచూసాను, అదికూడ నోచుకోలేనివాడినయానా? ఆయన నామీద ఎందుకు కక్ష సాధిస్తున్నాడు? నేను ఏపాపంచేసాను? హే భగవాన్ నన్నెందుకు సృష్టించావు?" అని అనుకున్నాడు, అదేపైకి అనేసాడు. అతని వెనకాలే వస్తున్నది. పెద్దమనిషి ఆమాటవిన్నాడు. ఆయనకి శివదాసు బాగాతెలుసు రోజూ శివాలయంలోకి వస్తారు. పూజలు పునస్కారాలు చేస్తాడు. శివదాసును చూసి ముచ్చటపడి "ఇతని నేను పెంచుకుంటే బాగుండును; మంచివాడు: అవును పెంచుకుంటాను, అలాగే చూస్తాను" అని అనుకుని; శివదాసుని చూసి

"శివదాసూ! అంతా విన్నాను, నీ బాధ నాకు తెలుసు విచారించకు! నీవు పుట్టిన వేళావిశేషం అయివుంటుంది; కాని నీవు కారణభూతుడివికావు. ఆ సమయం అటువంటిది నీవు నన్ను తండ్రిగా భావించుకో; నాకు నా అనేవారు ఎవరూలేరు. రెండు సంవత్సరాలక్రితం నాభార్య చనిపోయింది పిల్లలు పుట్టలేదు. పిల్లలకి దిగులుపడి మంచంపట్టి చనిపోయింది నాకు చాలా ఆస్తివుంది నేను నిన్ను పెంచుకోవాలని అనుకు

[ తరువాయి 13వ పుటలో ]

# కథ పేరేమిటి?

(6వ పుట నుండి)

న్నాను. నా దగ్గరే వుండి నేను చెప్పిన శాస్త్రాలు క్షుణ్ణంగా నేర్చుకో. నీ పద్ధతి ప్రకారంగ శివపూజ పునస్కారాలు చేయి; ఏమంటావు?" అన్నారు ఆప్యాయతగ.

శివదాసు ఆశ్చర్యపోయాడు. ఆయనే శివదాసుతో అన్నాడు

"బాబూ! ఏం ఆలోచించావు?" అన్నాడు. "ఏముందండీ! రోజూ మనం గుడికి వస్తున్నమాట నిజమే చూడటం కూడ తటస్థించినది కాని ఏనాడు మనం మాట్లాడలేదు పరిచయంలేదు, నేను ఎవరో మీకు తెలియదు అటువంటపుడు నన్ను పెంచుకోటాని సిద్ధపడుతున్నారు దానికి కృతజ్ఞత తెలుపుతున్నాను కాని మీకు కావలసిన బంధువులు: దూరపు దాయాదులు ఎవరైన వున్నారేమో, వారిని కాదని అంటే వారుఏంచేస్తారో? నేను ఈలోకవాసులంటే మహాఅయిష్ట కల్గుతుంది నీతిలేదు, ధర్మంలేదు, అందరు తనకి, తనవాళ్ళకి స్వార్థంతో జీవిస్తున్నారు ప్రతివారికి భక్తి ఏకోశానాలేదు; అటు రికి వారి నోటినుంచి దేవుని స్మరించిన మాట వినటంలేదు. వీటికారణంతోను: భక్తివల్ల పాపం పరిహారం చేసుకుందామని దేవునిపూజలు చేస్తున్నాను. ఇటువంటివాడ్ని, నాకుఎందుకు?" అన్నాడు వినయంగా.

ఆయన చిరునవ్వు నవ్వుతూ అన్నాడు "బాబూ! నాకు వారసులు ఎవరూలేరు. నా యిష్టప్రకారం నా ఆస్తిని ఇస్తాను. అదీకాక నిన్ను పెంచుకోవాలనీ,నా కున్న చదువు,నేర్చుకున్నమంత్రశక్తిని,ధారపోయాలని,నాశిష్యుడ్ని చేసుకోవాలని తహతహలాడుతున్నాను నీవు కనిపించావు నీ మీద పుత్రప్రేమ జన్మించింది. నామాట కాదనకు. నీవు తండ్రిమమకారానికి ఎలా ప్రాకులాడుతున్నావో, నేనుకూడ పుత్రప్రేమకి ప్రాకులాడుతున్నాను నాయనా!" అని కన్నీరు కార్చారు. శివదాసు ఆయన బాధని గ్రహించాడు ఆయన కన్నీరు కార్చటం చూసి, జాలిపడి "సరే! మీరు చెప్పినట్లువింటాను దైవఇచ్ఛని తప్పించలేము. ఆ పరమేశ్వరుడే ఇలా వచ్చి మమత చూపిస్తున్నాడు" అని ఆయనతో వెళ్ళాడు. యుక్తవయసు వచ్చిది కాలేజిలో చేరాడు. అసలు తండ్రిని మరచిపోయాడు. ఎంతమరచినా, కన్నప్రేమ ఎక్కడికి పోతుంది. ఏమూలదాగివుదో, ప్రభాకరరావుని తలపుకు వచ్చింది. ఆయనఅన్నమాటలు జ్ఞప్తికి వచ్చింది. తన కర్తవ్యం నెరవేర్చుకొనుటకు పూజలు జపాలు చేస్తున్నాడు. ఎవరు ఏమన్నా, ఎందరు అసహ్యించుకున్నా, తనపని మటుకు విడనడు. దత్తతతండ్రి శంకరరావుగారి వద్ద మంత్రవిద్యలు నేర్చాడు. 'వేదాలు, 'ఉపనిషత్'లు, అన్నీ నేర్చాడు, 'తర్క 'కూడ నేర్చుకున్నాడు. కాలేజిలో చదివి ఏం. ఎస్ సీ పరీక్షప్యాస్ అయ్యాడు. శంకరరావుగారు చెప్పిన మీదట ఐ ఏ యస్, పరీక్షకి వెళ్ళాడు. దాంట్లోకూడ పాస్ అయాడు. ఇంతటితో అతనికి చదువుమీద శ్రద్ధ తగ్గింది. ఈ సంగతి శంకరరావుకి చెప్పమనేవాడు అతనివయస్సు యిరువదిరెండు సంవత్సరాలే.

కాలేజిలో అతనికోసం ఆడవారు ఎగబడెందుకూడ సిద్ధపడ్డారు. ఎంతో ప్రియాస పడ్డారు. కొంతరు సిగ్గువిడచి, అతనితోమాటాడటానికి వెళ్ళగా శృంగభంగం అయి ముఖం మాడ్చుకుని అతని మీద ఈర్ష్య పడ్డాడు.

అందులో ఒక స్టూడెంట్ ప్రమీల ఇతని ఎలా గయిన లొంగతీయాలని నిశ్చయించుకుంది ఒకరోజు అతను తనయింటి దగ్గరనున్న తోటలోకి వెళ్ళాడు ప్రమీలకూడ వెళ్ళింది. అతను శివజపంచేస్తూనే దండతయారు చేస్తున్నాడు. ఆమె అతని దగ్గరకు వెళ్ళి "శివకుమార్! నాకు ఈ సబ్జెట్ గురించి చెప్పుతారా? ఎంతకీ అర్థంకావటం లేదు" అంది. శివకుమార్ చేతితో 'ఆగమని' అర్థంవచ్చే టట్టుగా సంజ్ఞ ఇచ్చాడు

ప్రమీల ఓ పావుగంట మాటాడకుండా కూర్చుంది ప్రకృతిని చూస్తుంది వాతావరణం ప్రశాంతంగ, హాయిగా వుంది. మాలతి, సంపంగె, సన్నజాజి, జాజిసువాసనలు గుబాళించుచున్నాయి. చెట్టుమీద కోకిల తన శ్రావ్యమైన గొంతుతో నన్ను ఓడించేవారు లేరనట్టు తనసంగీతం వినపిస్తుంది. ఎంతసేపయినా ఆ తోటలో కూర్చోవాలనిపిస్తుంది. ప్రమీల అతని దగ్గరకు వెళ్ళింది. అతను ఆమెను చూసి

"ఏం కావాలండీ?" అన్నాడు వినయంగ

"ఈ" సబ్ జెట్ "గురించి నాకు సరిగా వివరించాలి, నా కేమీ అర్థంగావటంలేదు " అంది.

"సరే", అని తోటలోనే ఓ తిన్నెమీద కూర్చున్నాడు. ఆమె కూడ కూర్చుంది. శివకూమార్ బి. ఏలో గ్రూఫ్ సబ్ జెట్ లోని ఒక విషయం గురించి ఆమెఅర్థం అయ్యేటట్టు, ఆమెకు బోధించాడు ఆమె శివకుమార్ క్లాస్ మేటు, మూడునాలుగు నారులు తప్పిన కమలచెల్లెలు. కమల, ఆమె స్నేహితురాళ్ళు చెప్పకున్న కబుర్లువిన్న

అతని చూసి, ముచ్చటపడి, అతని ఎలాగయినా తనవశం చేసుకోవాలని అనుకుంది. ప్రేమీలసంభాషణంలోకి దింపింది. శివకుమార్ దగ్గరికి జరిగి అతనితో "ఏమండి! మీరు ఎక్కువగ మాటాడరేం?" అంది "అధికంగ ఎవరితో మాటాడను, నాకు దానిమీద యిష్టలేదు.

"మీకు స్నేహితులులేరా?" అంది అతని ముఖంలోకి చూస్తూ.

"ఆట్టె లేరు, ఎందుకీ అడిగారు!" అన్నాడు "వూరికెనే, సరే, మీరు బి. ఎ. ఎస్ పరీక్షపాస్ అయ్యారుగదా! ఉద్యోగం చేయ్యలా?"

"నా కిష్టంలేదు," అన్నాడు

"చదువుకున్న చదువు ఎమైనట్టూ!" అంది సందేహాగ "చదువుకోకుండలా?– చదువుతుంటే ఉద్యోగం చెయ్యాలా!" అని ఎదురు ప్రశ్న వేసాడు.

కాసేపు ఇద్దరూ మవునం వహించారు. ఆఖరికి ప్రమీలేఅంది.

"ఎమండీ! మీరు వివాహం చేసుకోరా?" అంది.

శివకుమార్ ఆమెను చూసి, ఆశ్చర్యంగా, కాసేపు అలా నేవుండిపోయాడు ఇదిచూసి ఆమె "ఎంలేదు, ఏమీ అనుకోకండీ! ఇంతవరకు మనం మాట్లాడుకున్నాం, ఈకొద్దిసేపై సంభాషణయే మనల్ని స్నేహంచేసింది. ఆ స్నేహం చేసింది ఆ స్నేహంతో, మీ దగ్గర చదువుకన్న ఈ శాస్త్ర చదువే అలా అవగాలని పించింది! దీనిగురించి తప్పుతోస్తే చెప్పకండి," అంది. నొచ్చుకున్నట్టు నటిస్తూ.

శివకుమార్ చిరునవ్వు నవ్వుతూ అమెతో ఇలా అన్నాడు.

"చేసుకో దలచుకోలేదు,"

"అసలు చేసుకోరా! సంబంధం వొరికి, మీ వాళ్ళుచేస్తె చేసుకోరా?" అంది.

"అతను మవునం వహించాడు. ప్రమీల మాటమారుస్తూ అతనితో

"సరే, నా గురించి మీరేమనుకుంటున్నారు?" అంది.

శివకుమార్, ఆ ప్రశ్నకి దిమ్మతిరిగి తన మనసులో ఈమె ఉద్దేశం ఏమిటి? ఆమె ఎవరు?–నేను ఎవరు? ఆమెనుగురించి నేనేమనుకుంటాను? దీని వల్ల ఆమె ఉద్దేశం ఎమైయి వుంటుంది. దీర్ఘంగా ఆలోచించి, ఈమె ఉద్దేశం నన్ను ప్రేమించాలనుకని, తను లోంగదీసుకోవాలనుకుంటుంది కామోలు? అని అనుకుని ఆమెతో

"నేనేమి అనుకోలేదు" అన్నాడు

ఆమె నీరుకారి. 'తన సంగతి బయట పడుతుందేమో' అనుకొని అతనితో

"నిజంనా!" అంది.

"అవును," అన్నాడు

ఇదే సమయం అనుకుని, అతని దగ్గరకు వెళ్ళి అతని బుజాలు పట్టుకుని దీనంగ, తనవగలు, కురిపిస్తూ ప్రేమగా

"ఏమండి! నేను మిమ్మల్ని చూసిన దగ్గరనుంచీ ప్రేమిస్తున్నాను. అది కూడ చాలారోజులను చీను మిమ్మల్నే అరాధిస్తున్నాను మిమ్మల్ని నావాడిగా చేసుకోవాలని తహతహలాడి. డీర్చుకోలేక. ఇపుడు వెళ్ళగక్కుతున్నాను. మీ ఉద్దేశం చెప్పి. నన్ను మీదానిగా చేసుకోరూ!' అంది. "నాకా వుద్దేశం లేదు. నీవు ఆడదానివి ఇలా అల్లరి చెయ్యకూడదు. బుద్ధిగా మీ తల్లిదండ్రులు చెప్పినట్లు నడచుకో. నేను వివాహం చేసుకో దలచుకోలేదు. నా ఆజన్మాంతమూ ఇలానే శివపూజలతో, జపాలతో. వుండిపోతాను," నా మీద ఎటువంటి ఆశలు పెట్టుకోకు" అని అక్కడ నుంచీ వడివడిగా తన యింటికి వచ్చాడు.

ఆమె అహందెబ్బతింది నవనాడులు కృంగిపోయాయనుకుంది. ఏలాగయినా అతని నా వశం చేసుకొనితీరుతాను. పిలిచి నన్ను చేసుకో అని ఏ ఆడది అంటుంది; అంటుం అందుకని కాలదన్నుతాడా! నిజంగ ఆడది ఆడదికాదు సబలే అని నిరూపిస్తాను? అని అనుకుంది తన సులో.

మర్నాడు మహాశివరాత్రిశివకుమార్ తెల్లవారుజామున లేచి కృష్ణ స్నానానికి బయలుదేరాడు. వెళ్ళేటపుడు మల్లెపూలు కోసుకుని బుట్టలో వేసుకుని, దాంట్లో ఆవుపాలుచెంబుతూడపెట్టివెళ్ళాడు కృష్ణలో స్నానంచేసి, ఒడ్డుకివచ్చి తుడుచుకుందామనుకున్నంతలో ఒకామె కృష్ణలోపడి గోలపెట్టుతుంది. చటుక్కున అతను కృష్ణలో ధూకి ఆమెను పైకిలాగి పరుండపెట్టి ప్రథమచికిత్స చేసాడు. కొద్దిసేపటికి ఆమె కదిలింది. ఆమె అతనిచూసి గుర్తుపట్టింది, కాని అతడు గుర్తుపట్టలేకపోయాడు. అక్కడనుంచీ పాతశివాలయంకి పోయాడు. ఆమెకూడఅక్కడికివచ్చింది అతని వెనకాలే. అతను ఎడమప్రక్కన వున్న చిన్నగదిలోవున్న శివునికి పాలు అభిషేకించి, మూడుసారులు ప్రదక్షిణం చేసి. అక్కడకూర్చొని, పద్మాసనం వేసుకుని, మల్లెపూలతో జపంచేయుసాగాడు. అంతసేపూ అక్కడనేవుంది.

అతను కళ్ళుతెరచి చూసాడు. ఆమెను చూసాడు. 'నదిలో పడింది ఈమెనా?— ఈమెనేనా రక్షించింది!' అనిఅనుకున్నాడు.

ఏమండి! నన్ను ఎందుకు రక్షించారు? అంది.

బ్రతకటానికి!

అంతేనా?.........

..................

మీరు ఎంతదూరంగ వుందామన్నా; మాట్లాడకుండావుందామన్నా, దైవికంగా మనం కలుసుకుని; ఏదో ఒకటి మాట్లాడుకుంటున్నాం... ఇది ఎందుకంటారూ?

ఏమో! నాకు తెలియదు! అన్నాడు కఠనంగ, ఆమె భావం తెలుసు(ఇక) ★